ఉప్పు ఫ్యాక్టరీ స్థల పరిశీలించిన బృందం

వాకాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

వాకాడు మండలం దుగ్గరాజపట్నం పరిధిలోని సోమవారం ఉప్పు ఫ్యాక్టరీ సంబంధిత భూములను సెంట్రల్ కామర్స్ ఇండస్ట్రియల్ శాఖ బృందం పరిశీలించింది. మండలంలోని దుగ్గరాజుపట్నం గ్రామంలోని ఫ్యాక్టరీ సంబంధించిన భూములతో పాటు, పోర్లు భూములను ఇన్స్పెక్షన్ చేశారు. అదే విధంగా తూపిలిపాలెం సముద్ర తీరాన టూరిజం స్థలం సేకరణతో పాటు, ఆ ప్రదేశంలో ఉప్పు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు స్థలం పరిశీలించారు. ఈ పరిశీలనలో డిప్యూటీ సెక్రటరీ రాజేష్ ఆ సాతి, తహశీల్దార్ రామయ్య, మండల సర్వేయర్ శకుంతల బృందం సిబ్బంది తదితరులు ఉన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం పట్టివేత

కారు, రూ.15లక్షల ఎర్రదుంగలు సీజ్

పలమనేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త: పలమనేరులో అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్న వాహనాన్ని సోమవారం సిఐ నరసింహరాజు సీజ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలమనేరు మండలం కాలువపల్లె సమీపంలో ఓ కారు బోల్లపడి ఉందని అందులో ఎర్రచందనం దుంగలు ఉన్నాయన్ని స్థానికులు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలానికి అటవీ శాఖ సిబ్బందితో వెళ్లి పరిశీలించగా అప్పటికే వాహనాన్ని విడిచి నిందితులు పారిపోవడం జరిగిందని తెలిపారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని అందులో సుమారు రూ.15లక్షలు విలువ చేసే 12 ఎర్రచందనం దుంగలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ స్వర్ణతేజ, అటవీ శాఖ బీట్ అధికారి యుగంధర్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు దిక్కూచి పోలీసులు

రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి విశేష కృషి
జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పి సుబ్బరాయుడు

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరక్షణకు దిక్కూచి పోలీసులని, రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి సుబ్బరాయుడు పేర్కొన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారు చేసిన విశేష సేవలను ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ, జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో ఉన్న పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్‌ను జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పోలీసులు నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పాల్గొని పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. పోలీసు అమరవీరులకు జోహార్లు అంటూ జిల్లా ఎస్పి కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రపంచమంతటా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా కుటుంబంతో జరుపుకునే పండగకు కూడా అందుబాటులో లేకుండా ప్రజల కోసం జీవించి ప్రాణాలను పణంగా పెట్టి మరణిస్తున్న పోలీసులకు వారి త్యాగాన్ని గుర్తించి ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లాలో అమరులైన పోలీసు అధికారులు, సిబ్బంది అయిన ఎస్ఐ రెడ్డి నాయక్, ఏఎస్ఐ యువరాజులు నాయుడు, హెడ్ కానిస్టేబుళ్లు చలపతి రాజు, ఇలియాస్, శ్రీధర్ బాబు, నాగరాజు, కానిస్టేబుళ్లు విద్యా సాగర్, అలియాస్, శ్రీధర్ బాబు, నాగరాజు, కానిస్టేబుళ్లు విద్యా సాగర్, అనిల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి పరామర్శించి ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఎస్పి సదరు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మీకు ఏ సమస్య వచ్చినా తమ వద్దకు రావచ్చునని, అమరులైన పోలీసు వారు పోలీస్ శాఖకు చేసిన సేవలను ఎన్నటికి మర్చిపోమని, వారు విధి నిర్వహణలో చేసిన ఆదర్శప్రాయమైన సేవలను గుర్తు చేసుకుంటూ మరొక్కసారి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ జిల్లా ఎస్పి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు పరిపాలన వెంకటరావు, శాంతిభద్రత రవి మనోహరాచారి, తిరుమల రామకృష్ణ, సాయుధ దళం శ్రీనివాసరావు, డిఎస్పిలు గిరిధర, ఎస్బి, వెంకటనారాయణ తిరుపతి, ప్రసాద్ చంద్రగిరి, రేణిగుంట, రామకృష్ణాచారి, తిరుపతి ట్రాఫిక్, రవీంద్రారెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, చిరంజీవి ఏఆర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.

పోలీసుల అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత
- అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్పీలు

చిత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త: పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని జిల్లా జడ్జి ఇ.భీమారావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం చిత్తూరు ఆర్‌మ్డ్ రిజర్వ్ పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్ నిర్వహించారు. ఈ స్మృతి పెరేడ్‌కు జిల్లా జడ్జి ఇ.భీమారావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు హాజరై పోలీసు గౌరవ వందనంను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఇ.భీమారావు మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు, శాంతిభద్రతలే లక్ష్యంగా పోలీసులు ముందుకు వెళ్తారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. జిల్లాలోని పోలీసులకు అండగా వుంటూ అనేక రకాలు ఆదుకుంటామన్నారు. పోలీసులు పడుతున్న కష్టంను, శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం కల్గిస్తుందన్నారు. విధి నిర్వహణలో ఆసువులు బాసిన పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. పోలీసులు లేని సమాజంను ఊహించుకోవడం కష్టం అన్నారు. శాంతిభద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ కీలకమని, వీరిని సమాజం ఎప్పుడు గుర్తించుకుంటుందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న పోలీసు దళాలపై జరిగిన దురదృష్టకర సంఘటనను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలను స్మరించుకోవడం ఎంతో ప్రాముఖ్యత కలిగిందన్నారు. దేశానికి, సమాజానికి పోలీసు అమర వీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ద్వారా వారి ధైర్యం, శ్రేయోభిలాషతను గౌరవిస్తున్నామన్నారు. అమరవీరుల త్యాగాలు భారతదేశం ఇచ్చిన అత్యున్న ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుండి సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పోలీసు అమర వీరుల త్యాగలు ప్రతి ఒక్కరికి ప్రేరణాతమ్మకమని, వారితో స్ఫూర్తితో పోలీసు శాఖ నిరంతరం ప్రజల కోసం సేవలందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అమరులైన కోసం జిల్లా జడ్జి ఇ.భీమారావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించి రెండు నిముషాల మౌనం పాటించారు. అలాగే అమరులైన పోలీసు కుటుంబాల వారిని జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్పీలు శాలువలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వరరావు, చిత్తూరు డిఎస్పీ టి.సాయినాథ్, పలమనేరు డిఎస్పీ ప్రభాకర్, కుప్పం డిఎస్పీ పార్థసారథి, ఏఆర్ డిఎస్పీలు ఇలియాజ్‌భాషా, మహబూబ్‌భాషా, చిత్తూరు నగర పరిధిలోని సర్కిల్ ఇన్స్ పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, పోలీసు కుటుబాల సభ్యులు పాల్గొన్నారు.

ఢిల్లీలో అంతర్జాతీయ వర్క్‌షాప్‌కు కుప్పం మున్సిపల్ కమీషనర్

రాష్ట్రం నుంచి తొమ్మిది నగర పాలక.. మున్సిపల్ కమీషనర్లు హాజరు.. అర్బన్ ల్యాండ్ సర్వేలకు ఆధునాతన టెక్నాలజీ వాడకంపై చర్చ !!

కుప్పం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దేశరాజధాని ఢిల్లీలోని డా॥ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో సోమవారం ప్రారంభమైన అంతర్జాతీయ వర్క్‌షాప్‌కు కుప్పం మున్సిపల్ కమీషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు హాజరయ్యారు. అర్బన్ ల్యాండ్ రికార్డులకు సంబంధించి సర్వే, రీసర్వేలు నిర్వహించేందుకు గాను ఆధునాతన టెక్నాలజీ వినియోగించే అంశంపై సోమ, మంగళవారాల్లో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తారు. అర్బన్ డిజిటల్ ల్యాండ్ రికార్డుల నిర్వహణ, క్షేత్రస్థాయి సర్వే, సమాచారం నిర్వహణ అంశాలపై తొలిరోజు చర్చ జరిగింది. మంగళవారం వివిధ రాష్ట్రాల్లో ఉన్న అర్బన్ ల్యాండ్ రికార్డులపై అధ్యయనం, ఆస్తిపన్ను, అర్బన్ ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలపై ఈవర్క్‌షాప్‌లో చర్చించనున్నారు. కాగా ఈ అంతర్జాతీయ వర్క్‌షాప్‌కు ఎపిలోని కాకినాడ, ఏలూరు, మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, ఒంగోలు, తిరుపతి, అనంతపురం, కుప్పం మున్సిపల్, నగర పాలక కమీషనర్లకు ఆహ్వానం అందింది.

కరెంట్ ఉచ్చులో చిరుత మృతి

అటవీ సరిహద్దు గ్రామాల రైతులు అడవి పందుల కోసం కరెంటు ఉచ్చు ఏర్పాటు
నాలుగు రోజుల క్రితమే కరెంటు షాక్‌కు గురై మృతి
మృతి చెందిన చిరుత పళ్ళు, గోళ్ళు తీసుకెళ్ళిన వేటగాళ్ళు



చిత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త: యాదమరి మండలం మాదిరెడ్డిపల్లి పంచాయతీ తాళ్ళమడుగు అటవీ ప్రాంతంలో వేటగాళ్ళు వేసిన కరెంటు ఉచ్చుకు ఓ మగ చిరుత చిక్కుకుని మృతి చెందింది. విద్యుత్ ఉచ్చుకు చిక్కుకుని మగ చిరుత మృతి చెంది ఐదారు రోజులు అవుతున్నప్పటికీ దీనికి సంబంధించిన సమాచారం అటవీశాఖ అధికారులకు ఆదివారం సాయంత్రం అందింది. జిల్లా అటవీశాఖ అధికారి ధరణి, ఫారెస్ట్ వెస్ట్ రేంజర్ బాలకృష్ణారెడ్డి, డిప్యుటీ రేంజర్ మోహన్ మురళీలు హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని మృతి చెందిన మగ చిరుత మృతదేహంను పరిశీలించారు. అడవి పందుల కోసం వేటగాళ్ళు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలో చిక్కుకుని మగ చిరుత మృతి చెందిందని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. చిరుత మృతదేహంకు పోస్టుమార్టం నిర్వర్తించడానికి స్థానిక వెటర్నటీ డాక్టర్లు, జూ డాక్టర్లను అటవీశాఖ అధికారులు రప్పించారు. అయితే మృతి చెందిన మగ చిరుత మృతదేహం నుండి విలువైన పళ్ళు, గోళ్ళు వేటగాళ్ళు తీసుకెళ్ళి పోవడంతో చిరుత వయస్సు నిర్ధారించడానికి వీలు లేకుండా పోయిందని వెటర్నరీ డాక్టర్లు పేర్కొన్నారు. తాళ్ళమగుడు గ్రామం అటవీ సరిహద్దులో వుండటంతో క్రూర మృగాలు జరాకుండా వుండటానికి గ్రామస్తులు అటవీ ప్రాంతం సరిహద్దులో ప్రైవేటుగా అక్కడక్కడ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకున్నారు. మృతి చెందిన మగ చిరుత కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ కంచె మాత్రం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుండి కనెక్షన్ తీసుకుని అనధికారికంగా వేటగాళ్ళు ఏర్పాటు చేసినదిగా అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. జిల్లా అటవీశాఖ అధికారి ధరణి మాట్లాడుతూ కౌండిన్య అటవీ ప్రాంతంలో భారీగా పులులు వున్నాయని, ఈ అటవీ ప్రాంతంలో పులులు లేవని, అయితే అక్కడి నుండి ఇక్కడికి చిరుత పులులు వచ్చే అవకాశాలు ఎక్కువగా వున్నాయన్నారు. ఒక చిరుత రోజుకు చాలా దూరం ప్రయాణిస్తుందన్నారు. ఇలా ప్రయాణించి ఒక చిరుత ఇటువైపు వచ్చివుండవచ్చునని, వచ్చిన చిరుత వేటగాళ్ళు వేసిన విద్యుత్ ఉచ్చుకు చిక్కుకుని మృతి చెందిందని వివరించారు. చిరుత పులిని చంపిన వారిపై అటవీ చట్టాల మేరకు కఠినంగా కేసులు వుంటాయని, ఈ మేరకు నిందితులు ఎవరనేది తేల్చడానికి అటవీశాఖ అధికారులు విచారణ ముమ్మరం చేసిందన్నారు. తాళ్ళమడుగు గ్రామం అటవీ సరిహద్దులో వుండటంతో ఇక్కడి రైతులు ఎక్కువ మంది అటవీ సరిహద్దులో విద్యుత్ కంచెలు ఏర్పాటు చేశారని, ఇది ప్రమాదకరమన్నారు. ఒక వేళ క్రుర జంతువుల స్థానంలో మనుషులు ఎవరైనా అటు వెళ్తే రైతులు వేసిన విద్యుత్ ఉచ్చులో తగులుకుని ప్రాణాలు కొల్పోయే ప్రమాదం వుందన్నారు. అటవీ సరిహద్దులో వున్న మామిడి తోటలు, పంట పొలాలు, కొబ్బరి తోటలు తదితరాల సరిహద్దుల్లో రైతులు ఎవరి అనుమతి లేకుండా అనధికారికంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం నేరమన్నారు. సమగ్రంగా విచారించి మగ నిందితులను పట్టుకుని వారిపై కేసులు నమోదు చేస్తామని జిల్లా అటవీశాఖ అధికారి ధరణి పేర్కొన్నారు.

పంటలు, ప్రాణాలు రక్షించుకోవడానికే విద్యుత్ కంచె

అటవీ సరిహద్దు గ్రామమైన తాళ్ళమడుగు అటవీ ప్రాంతంలో రైతులు తమ పంటలు, ప్రాణాలను క్రూర మృగాల నుండి రక్షించుకోవడానికి అటవీ సరిహద్దులో వున్న తమ భూముల్లో ఎక్కువ చోట్ల విద్యుత్ కంచెను ఏర్పాటు చేయడం ఇక్కడ సర్వసాధారం అయ్యింది. తాళ్ళమడుగు గ్రామం అటవీ సమీపంలో వుండటంతో రాత్రి సమయాల్లో క్రూర మృగాలు గ్రామంపై పడుతాయి. అటవీ సరిహద్దులో వున్న రైతులు తమ పంట పొలాలపై క్రూర మృగాలు దాడి చేసి పంటలు నాశనం చేయకుండా పంటలు సాగు చేసిన సమయాల్లో అటవీ సరిహద్దు ప్రాంతంలో రాత్రి సమయాల్లో విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవడం ఇక్కడ సాధారణమైంది.

క్వారీలో బండరాయిమీద పడి వ్యక్తి దుర్మరణం

మరో ఇద్దరికి తీవ్రగాయాలు..
క్వారీని పరిశీలించిన మైనింగ్ ఎ.డి.. కేసు నమోదు !!

కుప్పంరూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ పరిధి చీగలపల్లి సమీపంలో ఓ గ్రానైట్ క్వారీలో బండరాయి మీదపడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. చీగలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి గ్రామ సమీపంలో ఉన్న గుట్టల వద్ద దాదాపు పదిహేను ఏళ్లుగా రాతిపనులు నిర్వహించేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం గుడుపల్లె మండలంకు చెందిన వేణుగోపాల్ (46), శ్రీనివాసులు, తమిళనాడులోని వర్టనపల్లికి చెందిన కుప్పుస్వామిలు క్వారీలో పనుల కోసం వచ్చారు. ఓ పెద్ద గుట్టను చీల్చేందుకు గాను గుట్టను డ్రిల్ చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుట్ట మరో పక్కకు దొర్లింది. దీంతో చేసేది లేక వారు ముగ్గురూ క్రిందకు దూకేశారు. ఈసమయంలో గుట్ట వేణుగోపాల్‌పై పడడంతో అతని వెన్నముకకు తీవ్రగాయాలు కావడంతో గుట్టుచప్పుడు కాకుండా అతన్ని చికిత్స నిమిత్తం బెంగళూరు నారాయణ ఆస్పత్రికి తరలించారు. అతను అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అలాగే కుప్పుస్వామికి కాలు విరగ్గా, శ్రీనివాసులుకు ముఖంపై తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న మైనింగ్ శాఖ ఎడి బాలసుబ్రమణ్యం, అధికారులు కుమారస్వామి, చంద్రమోహన్‌లు సంఘటనా స్థలిని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదైనట్లు సమాచారం.

ట్రాఫిక్ నియంత్రణకు తిరుమలలో ఐదు జోన్లు

4 లో

నిరుపేదలకు న్యాయం చేయడమే లక్ష్యం

-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంఎల్ఏ బొజ్జల

తొట్టంబేడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

చెరువుల్లోను కాలువ పోరంబోకుల్లోను అక్రమకట్టడాలు నిర్మించుకుంటే వాటిని కొట్టివేస్తామని ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదికొ కార్యక్రమాన్ని తొట్టంబేడు మండలంలోని సమావేశ మందింలో నిర్వహించారు. ఆయనకు మండల వైకాపా సీనియర్‌నేత ఉన్నంవాసుదేవనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, తహశీల్దార్ యు.మధుసూధనరావు, ఎంపిడిఓ సురేంద్రనాథ్, సూపరింటెండెంట్ మధుసూధన్, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతిసోమవారం ప్రతి మండలంలో స్వర్గీయ ఎన్టీరామారావు ప్రవేశపెట్టిన ప్రజల వద్దకే పాలన ఎందుకు తీసుకురాకూడదన్నఅలోచన వచ్చిందని ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో అన్నిశాఖల అధికారులతో సమావేశమై ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని ఎప్పుడు పరిష్కరిస్తారో నిర్ణీత సమయం కేటాయిస్తామన్నారు. హైదరాబాదులో పలె ఇక్కడ కూడా హైడ్రాను తెచ్చుకుని వైకాపా నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయడం తధ్యమన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 7గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని ఇప్పటికే 75శాతం భూములు ఆక్రమణలకు గురయ్యారన్నారు. గత వైకాపా పాలనలో దొంగ పట్టాలు ఇచ్చి వారిని మోసం చేశారని ఇందులో ఎన్.లక్ష్మికి పట్టా ఉండగా అదేపేరుతో ఉన్న ఎన్.లక్ష్మికి మరో పట్టా ఇచ్చి ఇళ్ళు కట్టుకోమనడంలో ఆంతర్యమేమన్నారు. ఈనెల 26 నుంచి తేదపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా శ్రీకాళహస్తి ఉండేలా చేస్తామన్నారు. కేవలం రూ.100 చెల్లిస్తే సభ్యత్వకార్డుతో పాటు రూ.5లక్షల ప్రమాదబీమా, మృతిచెందిన వారి అంత్యక్రియలకు రూ.10వేలు అప్పటికప్పుడు సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినే చెంచయ్యనాయుడు, రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మిన్నల్ రవి, పేట బాలాజి,కామేష్‌యాదవ్, షాకిర్ అలి, ఉమేష్‌రావు, బుజ్జిజ, తహశీల్దార్ మధుసూధనరావు, ఎంపిడిఓ సురేంద్రనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, కోఆప్షన్ సభ్యులు ప్రేమ్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్రనాయుడు, మాజీ పాలసరఫరా ఛైర్మన్ రావిళ్ళమునిరాజనాయుడు, మాజీ సర్పంచ్ మునిరత్నం, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ గుడ్లూరు మోహన్‌కిషోర్‌నాయుడు, తంగేళ్ళపాళెం సర్పంచ్ చెంచుకృష్ణమనాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సిఐ తిమ్మయ్య, ఎస్ఐ ఈశ్వరయ్య, బాలాజీరెడ్డి, శ్రీనివాసులు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద రీతిలో గిరిజన కూలీ మృతి

మృతదేహాన్ని మాయం చేయాలని రొయ్యల గుంట యజమాని యత్నాలు..?
అధికార పార్టీ నేత సాయంతో కేసు మాఫీకి యత్నం.. కోగిలి గ్రామంలో ఘటన

చిట్టమూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పొట్టకూటికోసం రొయ్యల గుంటల వద్ద కాపలాదారుగా పని చేసేందుకు వచ్చిన ఓ గిరిజన కూలీ అనుమానాస్పద రీతిలో శవమై కన్పించాడు. అంతకుముందు గిరిజన కూలీ తన రొయ్యల గుంట యజమానితో ఘర్షణ పడినట్లు సమాచారం. అంతలోనే అతను శవమై కన్పించడం చిట్టమూరులో కలిగించింది. స్థానికుల కథనంమేరకు వివరాలిలా.. గూడూరు సమీపంలోని వీరారెడ్డిపల్లి గిరిజనకాలనీకి చెందిన కిష్టయ్య బ్రతుకుతెరువుకోసం తన భార్యపిల్లలతో సహా కోగిలి గ్రామానికి చేరాడు. అక్కడే ఓ మోతుబరి వద్ద రొయ్యల గుంట కాపలాదారుడిగా పనిలో చేరాడు. ఇటీవలికాలంలో కాపలాదారు కిష్టయ్య, అతని యజమాని మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం కిష్టయ్యను యజమాని దుర్భాషలాడడంతో పాటు చేయిచేసుకున్నట్లు సమాచారం. ఇది జరిగిన కొన్ని గంటల్లోపే కిష్టయ్య రొయ్యల గుంట వద్ద శవమై కన్పించాడు. కాగా ఈ విషయం బయటకు పొక్కకుండా సదరు యజమాని ఓ ట్రక్కు ఆటోలో ఉంచి అతని భార్యపిల్లలను ఆటోలో గూడూరుకు పంపినట్లు తెలిసింది. గతకొంతకాలంగా చిట్టమూరు మండలంలో బ్రతుకుతెరువుకై వచ్చిన గిరిజనులు శవాలుగా మారుతుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఈవిషయంగా ఎస్సై చిన్న బలరామయ్యను వివరణ కోరగా సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించామన్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాగా కిష్టయ్య మృతికి కారణాలు పోలీసులు వెల్లడించాలని గిరిజన సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

అధికార పార్టీ నేతల శవరాజకీయాలు :

రొయ్యల గుంటల వద్ద పనులకోసం వచ్చే గిరిజన వలస కూలీలపై కొంతమంది అధికార పార్టీ నేతలు గద్దల్లా వాలి శవరాజకీయాలు చేస్తున్నారని కోగిలి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ మైనార్టీ నేత విషయం తెలిసిన వెంటనే అవతలి వ్యక్తి ప్రతిపక్ష ం అయినా పైసలే పరమావధిగా భావించి రాజకీయాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. గిరిజనుల శవాలతో చిల్లర రాజకీయాలు చేస్తున్న కోగిలి అధికార పార్టీ నేతల తీరుపై చిట్టమూరు ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావుకు ఘనసన్మానం

కుప్పంరూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అడవిబూదుగూరు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం అందుకున్న వెంకట నాగేశ్వరరావును సోమవారం అడవిబూదుగూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, హెచ్ఎం పోతుగుంట చిట్టిబాబులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చిట్టిబాబు మాట్లాడుతూ వెంకట నాగేశ్వరరావు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రాజేష్‌కుమార్, రమేష్‌బాబు, ప్రసన్నలక్ష్మి, సతీష్, హేమలత, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి..సంక్షేమం సిఎం చంద్రబాబుతోనే సాధ్యం

– రాష్ట్ర తెదేపా నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు

రామకుప్పం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సిఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర తెదేపా నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం రామకుప్పంలో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో అభివృద్ధి ఊసేలేదన్నారు. సంక్షేమ పథకాలు కొందరికే దక్కాయన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మరలా అభివృద్ధి పట్టాలెక్కుతోందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుని నిధులు మంజూరు చేసిందన్నారు. సిసి రోడ్లు, గోకులం షెడ్లు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే సంక్షేమ పథకాల అమలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, పట్ల నారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు ఆంజనేయరెడ్డి, సీతాపతి, చలపతి, గంట్లప్పగౌడు, కన్నన్, శ్రీరాములురెడ్డి, సలాం, చంద్రశేఖర్‌రెడ్డి, నయాజ్, మంజునాథ్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు పంపిణీ

వి.కోట, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సత్యసాయి సేవా సంస్థలు చిత్తూరు జిల్లా అధ్యక్షులు మధుసూధనం నేతృత్వంలో సోమవారం వి.కోటలోని ఆదర్శపాఠశాల, ఒల్డేజ్‌హోంలో ఉంటున్న వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బియ్యం బస్తాలు, ఉప్పు, పప్పు, చింతపండు, మిరపకాయలు తదితరాలను నిర్వాహకులు భార్గవికి అందజేశారు. కార్యక్రమంలో వి.కోట కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేటి నుండి రీ-సర్వే గ్రామాల్లో గ్రామసభలు

గుడిపాల, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

భూములు రీ-సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి మంగళవారం నుండి నవంబర్ 13వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దారు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రీ-సర్వే జరిగి గ్రామాల్లో రైతులకు సంబంధించి ఏ సమస్య అయినా గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.

నేటి నుండి గ్రామసభలు

శ్రీరంగరాజపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

రీ-సర్వే జరిగిన గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికి మంగళవారం నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దారు లోకనాథపిళ్ళై తెలిపారు. ఈ మేరకు మంగళవారం చొక్కమడుగు, 23న పుల్లూరు, 25న ముదికుప్పం, 26న సుప్రవరాజపురం, 29న ముచ్చలపల్లి, 30న పాతపాళ్యం రెవెన్యూ గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. రైతులు ఎదైనా సమస్యలు వుంటే అర్జీల రూపంలో ఇచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

ఎంపిడిఓగా మహేష్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

పాలసముద్రం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

పాలసముద్రం ఎంపిడిఓగా మహేష్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జీ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న విద్యావతి ఆయనకు బాధ్యతలు అప్ప గించారు. ఈ సందర్భంగా ఉపాధి సిబ్బందితో ఎంపిడిఓ మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పారదర్శకంగా విధులు నిర్వర్తించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్య పనులను పక్కాగా నిర్వర్తించి పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మహేష్‌రెడ్డిని ఇఓఆర్డీ రమేష్‌బాబు, ఎఓ విద్యావతి తదితరులు సన్మానించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

–జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ లిఖిత

పలమనేరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని పలమనేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ లిఖిత ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు.సోమవారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల,స్థానిక ఉర్దూ పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ మేరకు పాఠశాలలో తరగతి గదులు,ఉపాధ్యాయుల బోధనలను ఆమో పరిశీలించారు.అనంతరం మధ్యాహ్న్నా భోజనం విద్యార్థులకు సంతృప్తికరంగా ఉందా అని విద్యార్థులను ఆరాతీశారు.వంట గదిని పరిశీలించిన ఆమె వంట గదికి పై కప్పు లేకపోవడం గమనించి వర్షాకాలం భోజన తయారీకి ఇబ్బంది కలుగుతుందని తప్పని సరి గదికి పై కప్పు ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ సూచన ప్రకారం విద్యార్థులకు భోజనం అందజేయాలని సూచిం చారు.విద్యార్థులకు భోజనంలో నాణ్యతలోపిస్తే నిర్వహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోషియేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి,సీనియర్ న్యాయవాది ఎల్.బాస్కర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

పుంగనూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీనాయక్‌తాండాకు చెందిన ఒక విద్యార్థి పాఠశాల యాజమాన్యం వేధింపులతో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తాండాలోని శ్రీకాంత్ కుమారుడు నరేంద్ర విశ్వభారతిలో పదోతరగతి చదువుతున్నాడు. ఈక్రమంలో తరచూ తనను తీవ్రంగా వేధిస్తున్నారని, విద్యార్థి తన కుటుంబీకులు సహచరులతో వాపోయాడు. సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్ళివచ్చి పురుగులమందు తాగి అపస్మారకంలోకి వెళ్ళిపోయాడు. పుంగనూరు వైద్యశాలలో ప్రథమచికిత్స నిర్వహించి,అత్యవసర చికిత్స కోసం మదనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్‌చేశారు. ఈపరిస్థితులకు కారణం పాఠశాల యాజమాన్యమేనని విద్యార్థుల కుటుంబీకులు తెలిపారు.

ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజరుగా దినేష్ బాధ్యతలు

కుప్పం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కుప్పం ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజరుగా దినేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ అసిస్టెంట్ మేనేజరుగా ఉన్న లక్ష్మణ్‌రావు బదిలీపై బెంగళూరు పాయింట్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కొత్త అసిస్టెంట్ మేనేజర్ దినేష్‌ను ఎన్ఎంయుఎ నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు మునస్వామి, కార్యదర్శి జయపాల్, జాయింట్ కార్యదర్శి మునెప్ప, నాయక్, రాజా, శ్రీనివాసులు, ఖలీల్, కుమార్, సుభాన్, నారాయణ, విజయ్‌కుమార్, మధు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ఊరిగంగమ్మ ఆలయ కుంబాభిషేకం

కుప్పం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధి ఏడో వార్డు బేవనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఊరి గంగమాంబ అమ్మవారి ఆలయ కుంబాభిషేక ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు హోమాలు నిర్వహించారు. మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, గ్రామ పెద్దలు కుంబాభిషేకం కలశాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. అమ్మవారి నూతన విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం జరిపారు. కార్యక్రమాల్లో యూనిట్ ఇన్‌చార్జ్ మాణిక్యం, మాజీ సర్పంచ్ హరి, నేతలు రాజేష్, కమల్, రమేష్, మునిరత్నం, మంజునాథ్, గోపి, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.40 లక్షలు మంజూరు

శాంతిపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని పదిహేను గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి గాను నూతనంగా బోర్ల డ్రిలి ంగ్, మోటార్ల ఏర్పాటుకు నలభై లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎంపిడిఒ ప్రేమ్‌రాజ్‌కుమార్ తెలిపారు. అలాగే 26 అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కోసం 9.36లక్షలు, 15 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు గాను 2.55లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈపనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం మండలంలో 11 గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అత్యాచారానికి గురైన మైనరుబాలికను ప్రభుత్వం ఆదుకోవాలి

– రాష్ట్ర రజకసంఘాల సమాఖ్య అధ్యక్షుడు షణ్ముగం

చిత్తూరురూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:

వాలంటీర్ చేతిలో అత్యాచారానికి గురై గర్భవతి అయిన శాంతిపురం మండలం శెట్టిగాని కురబూరు గ్రామానికి చెందిన 13 ఏళ్ల రజక మైనర్‌బాలికను ప్రభుత్వం అన్నివిదాలా ఆదుకోవాలని, ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద రూ.50లక్షల రూపాయలు ఇవ్వాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టరును కలసి వినతి చేసినట్లు రాష్ట్ర రజకసంఘాల సమాఖ్య అధ్యక్షుడు షణ్ముగం తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో బాధితురాలి తల్లిదండ్రులతో కలసి విలేకరులతో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వెంకటాచలం అభంశుభం తెలియని మైనర్‌బాలిక పాఠశాలకు వెళ్లి వస్తుండగా అత్యాచారానికి పాల్పడి తల్లిని చేసాడని, అతనిపై కేసు నమోదు చేయాలని కుప్పం డియస్‌పి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లడంతో బాధిత మైనరుబాలికను తక్షణం ఐసిడిఎస్ సంరక్షణలో ఉంచి, బాధిత బాలిక ప్రసవించేంతవరకు ఐసిడిఎస్ బాధ్యత వహించాలని, అనంతరం శిశువిహార్‌కు బిడ్డను అప్పగించాలని ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. బాధిత మైనర్‌బాలిక పై చదువుల బాధ్యత కూడా ప్రభుత్వమే చూసుకొంటుందని జిల్లా కలెక్టర్ హామి ఇవ్వడంతో పాటు బాధిత బాలిక తల్లిదండ్రులకు తక్షణ సహాయం కింద రూ. 45వేలు, కుప్పం కేంద్రంలో ఇంటి స్థలాన్ని ఇస్తూ ఇంటిని నిర్మించి ఇవ్వాలని కుప్పం ఆర్డిఓకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం కింద రూ.50లక్షలు ఇవ్వాలని కోరగా ప్రభుత్వానికి నివేదికలను పంపి, ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థికసహాయం అందజేస్తామని హామి ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీస్ అధికారులు ఆలస్యం చేయకుండా న్యాయపరంగా నిందితుడికి కఠిన శిక్ష పడేవిధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రజక మహిళా అధ్యక్షురాలలు మోహనవల్లి, ఐ టిడిపి కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడు నరేష్, రజక మహిళా నాయకురాలు రాణి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకాసురులపై సిబిఐ ద్వారా దర్యాప్తు చేయించాలి : బిజెపి

చౌడేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని లద్దిగం పెద్దచెరువు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై సిబిఐచే దర్యాప్తు చేయా లని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నరసింహులు డిమాండ్ చేసారు. లద్దిగం చెరువును సందర్శించినంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో రూ. 500కోట్లు, ప్రస్తుతం రూ. 50కోట్ల మేర అక్రమ తవ్వకాలు జరిగాయనీ, వారిపై దర్యాప్తు చేయించి ప్రజాధనాన్ని ప్రభుత్వ ఖజానాకు తరలిం చాలన్నారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వంలో ఎవరైనా సరే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాల న్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అయ్యూబ్‌ఖాన్, కిసాన్‌మోర్చా జిల్లా కన్వీనర్ గందోడి ప్రవీణ్‌కుమార్, పుంగనూరు, చౌడేపల్లి బిజెపి మండలాధ్యక్షులు మరం బాబు, కడియాల మనోహర్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు

రాజనాలబండ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు : టిటిడి

చౌడేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సత్యప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు టిటిడి ఎఇఒ ముని రత్నారెడ్డి అన్నారు. సోమవారం ఈమేరకు టిటిడి బృందం రాజనాలబండను సంద ర్శించింది. ఆలయంలో ప్రసన్న ఆంజనేయస్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వాము లకు జరుగుతున్న పూజా విధానం, కొండపై పరిస్థితులను గ్రామస్తులను అడిగి తెలుసఉకొన్నారు. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్న అంశాలపై చర్చించారు. ఆలయాన్ని టిటిడి నుంచి దేవాదాయధర్మాదాయశాఖ పరిధిలోకి తీసుకురావాలని కొందరు టిటిడి అధికారులకు కోరారు. రాజనాలబండకు సంబంధించిన చుట్టుపక్కల గ్రామస్తులు, భక్తులతో సంప్రదించి ఒక కొలిక్కి రావాలని తర్వాత నిర్ణయిస్తామని అధికారులు వారికి సమాధానమిచ్చారు. టిటిడి డివైఇఒ శాంతకుమారి, సూపరిండెంటెంట్ నటరాజ, వేదపండితులు, ప్రధానార్చకుడు కృష్ణమూర్తి, స్థానికులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

పేటను అభివృద్ధి చేయడమే లక్ష్యం

వివిధ సిమెంట్ రోడ్ల పనులకు ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ శంకుస్థాపన

దొరవారిసత్రం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

సూళ్ళూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. సోమవారం దొరవారిసత్రం మండల పరిధిలోని మినమలమూడి, తొగరామూడి, శ్రీధనమల్లి పంచాయితీల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సూళ్ళూరుపేట నియోజకవర్గాన్ని లక్ష్యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయడమే నా ధ్యేయమన్నారు. దొరవారిసత్రం మండల పరిధిలో ప్రతి పల్లెలో తొందరలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు పండుగ వరాలగా వస్తాయన్నారు. ప్రతి ఒక్కరు తమకు మద్దతుగా ఉన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వీరితో పాటు మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, మండల ఉపాధ్యక్షుడు పల్లంబట్టు మనోహర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇట్టగుంట రత్నయ్య, రవేంద్ర రెడ్డి, సుధాకర్, పురుషోత్తం, ఎంపిడిఓ గోవర్ధన, ఏపిఎం మునిరాజా, వివిధ సచివాలయ సిబ్బంది, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ సేవలను వినియోగించుకోండి

బ్యాంక్ మేనేజర్ ఆర్. హనుమంత్ నాయక్

దొరవారిసత్రం, అక్టోబర్ 21, ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల కేంద్రంలో వున్న కెనరా బ్యాంకులోని ఉన్న వివిధ రకాల సేవలను వినియోగించుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ ఆర్. హనుమంత్ నాయక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కెనరా బ్యాంక్ నందు అన్నదాత సుఖీభవ ద్వారా తక్కువ వడ్డీ రేట్లతో పంటలపై పంట రుణాలు, పొదుపు మహిళలకు రుణాలు, విద్యార్థులకు కెనరా విద్యా లక్ష్మీ దీవెన రుణాలు, గృహ తదితర రుణాలు అతి తక్కువ వడ్డీ రేట్లతో రుణాలు అందిస్తున్నామని కావాల్సిన వారు రుణాలను తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జీవన జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన, సుకన్య సమృద్ధి యోజన పబ్లిక్ ప్రావిడెంట్, పిపివై అందే విధంగా ఎన్‌పిఎస్ వివిధ రకాల ఇన్సూరెన్స్‌ను అందిస్తున్నామని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు కోసం స్టూడెంట్ ఖాతాలను తెరవడం ద్వారా వారికి ఉచితంగా వివిధ కోర్సులను అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా మహిళలకు కెనరా ఏంజెల్ అకౌంటును ప్రారంభించడం ద్వారా అకౌంటు ఓపెన్ చేసిన వారికి మహిళలకు క్యాన్సర్ వ్యాప్తించిన వారికి ఉచితంగా వైద్య ఖర్చులకు సదుపాయం అందిస్తామని తెలిపారు.

విధి నిర్వహణలో ప్రాణాలు పణంగా పెడుతున్న పోలీసులు

కామాండెంట్ అరుణ్ బోస్

వెంకటగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

విధి నిర్వహణలో పోలీసులు ప్రాణాలను కూడా ఫణంగా పెడుతున్నారని 9వ ప్రత్యేక పోలీస్ బెటాలి యన్ ఇన్చార్జి కమాండెంట్ ఎం. అరుణ బోస్ తెలిపారు. వెంకటగిరి మండలం వల్లివేడు గ్రామం వద్ద ఉన్న తొమ్మిదవ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత సరిహద్దులలో చలికి వణుకుతూ భద్రత సిబ్బంది ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఎన్నికలు, ఇతర దేశాల యుద్ధాల సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయరని తెలిపారు. నక్సలైట్ల మందు పాత్రకు ఎదురు కాల్పులలో అనేక మంది అమరులైనట్లు చెప్పారు. అమరలైన వారి కుటుంబాలకు ఎంత సహాయం చేసినా తక్కువేనని తెలిపారు. కుటుంబ పెద్దను భార్యా పిల్లలకు తీసుకురాలేరని ఆవేదన చెందారు. దేశంలో అమరులైన పోలీసులకు సంతాపం తెలిపారు. బెటాలియన్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్న అమరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు నుంచి నివాళులు అర్పించారు. పోటీల్లో విజేతలైన పోలీస్ పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కోటిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విరివిగా టిడిపి సభ్యత నమోదు చేయించాలి

మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వర రావు

వెంకటగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

నియోజకవర్గంలో విరివిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించాలని మాజీ ఏఎంసి చైర్మన్ పులికల్లు రాజేశ్వర రావు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నివాస గృహాలు తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు పై నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ నెల 26వ తేది నుండి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో 50 నుండి 60 వేల సభ్యత్వ నమోదు చేయించాలని చెప్పారు. కార్యకర్తల సభ్యత్వ నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, గంగాధర్, వెంకటేశ్వర రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లకు 26 వేల రూపాయిలు జీతం ఇవ్వాలి

సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు చంగయ్య

వెంకటగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయిలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డీపల్లి జంగయ్య తెలి పారు. స్వీపర్లకు జీతాలు పెంచాలని వెంకటగిరి ఎం ఈవో కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు స్వీపర్లు సిఐటియు కార్యకర్తలు చేపట్టారు. ప్రభుత్వం నెలకు 6000 రూపాయిలు మాత్రమే ఇస్తోందని ఈ మొత్తం వారి కుటుంబ పోషణకు చాలడం లేదని తెలిపారు. కనీసం 26 వేల రూపాయిలు ఇవ్వాలని కోరారు. మూడు నెలల నుండి వారికి జీతాలు ఇవ్వలేదని వెంటనే చెల్లించాలని తెలిపారు. పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు జీతీలు పెంచకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీపర్లు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రా స్థాయి పోటీలకు ఎంపికైన

పాలిచెర్లవారిపాలెం పాఠశాల విద్యార్థినులు

చిల్లకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2024 ఆటల పోటీలలో రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్, త్రోబాల్ పోటీలకు జి. నవ్యశ్రీ, ఎస్‌కె గౌసియా, ఎన్. శ్రీ తరుణి, సిహెచ్ నిష, సిహెచ్ ఝాన్సీ, ఎం. ప్రవళిక ఎంపియ్యారు. ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయిని బి. కామేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

పాకాల రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

పాకాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త

పాకాల స్థానిక రైల్వే స్టేషన్ నందు సోమవారం ఉదయం సుమారు 8 గంటలప్పుడు డ్యూటీలో వున్న జిఆర్‌పి పోలీసు వారు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని గమనించగా టికెట్ కౌంటర్ ముందు ఎంట్రెన్స్ నుంచి మూడవ నెంబరు ప్లాట్ ఫామ్ పైకి ప్రవేశించే చోట ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి సుమారు 60 – 70 సంవత్సరాలు వయస్సు ఉండి అనారోగ్యం వలన చనిపోయినట్లు ప్రాథమికంగా రైల్వే అధికారులు నిర్ధారించారు. గుర్తు తెలియని ఆసుపత్రి ఓపి చీటి అధికారులు గుర్తించగా చీటీలో పేరు శ్రీనివాసులు (65) అన్నది మాత్రమే తన వద్ద దొరికిన ఆధారాలు. జోబిలో కొన్ని మందులు ఉన్నాయి. ఈ విషయం చూసిన ఎవరైనా చనిపోయిన వ్యక్తిని గుర్తించిన యెడల పాకాల రైల్వే పోలీసు వారిని 9440416642, 9494228854 ద్వారా సంప్రదిం చవల్సిందిగాతెలుపుతూ మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ హాస్పిటల్‌కి పోస్టుమార్టం నిమత్తం తరలించారు.

నేటి నుండి రీ-సర్వే సమస్యలపై గ్రామసభలు

పాలసముద్రం, అక్టోబర్ 21 ప్రభాతవార్త: రీ-సర్వే జరిగిన గ్రామాల్లో ఎదైనా సమస్యలు వుంటే వాటిని పరిష్కరించుకోవడం కోసం ప్రభుత్వం మంగళవారం నుండి రీ-సర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దారు అరుణకుమారి తెలిపారు. మంగళవారం నుండి ప్రారంభం కానున్న గ్రామసభల్లో రైతులు సద్వినియోగం చేసుకుని రీ-సర్వేలో ఎదైనా తప్పులు జరిగి వుంటే ఆ విషయంను అర్జీలరూపంలోఅదికారులదృష్టికితీసుకువస్తేవాటినిపరిశీలించిపరిష్కరించడానికిచర్యలుతీసుకుంటామన్నారు.

ఆర్‌అండ్‌బి ఈఈ ఆదేశంతో ఆక్రమణలు తొలగింపు

గూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గూడూరు పురపాలక సంఘం పరిధిలోని చెన్నూరులో కట్టాలమ్మ దేవస్థానం వద్ద ఉన్న బస్ షెల్టర్ సమీపంలో ఆర్‌అండ్‌బి స్థలాన్ని కబ్జా చేసి చదును చేసి మట్టిని పోసి అక్రమించుకున్నారు. దీంతో ఆర్‌అండ్‌బి ఈఈ రామాంజనేయులు దృష్టికి తీసుకువెళ్లగా సోమవారం ఆక్రమణను తొలగించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బి ఈఈ రామాంజనేయులు మాట్లాడుతూ ఎవరైనా ఆర్‌అండ్‌బి స్థలాలను ఆక్రమిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో సిపిఎం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాసులు, చెన్నూరు ప్రజలు హ

తిరుపతి డివిజన్

పుల్లారెడ్డి కండ్రిగలో పశు వైద్యశిబిరం

పొట్టేళ్ళకు డీ వార్మింగ్ మందులు

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో వర్షాకాలం పశువులకు సోకే వ్యాధులకు నివారణ చర్యల్లో భాగంగా సుమారు 90 వేల పశువులకు మందులు అందించుటకు ఏర్పాట్లు చేసినట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ వి శ్రీకాంత్‌బాబు తెలిపారు. శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో సోమవారం పశుసంవర్ధకశాఖ సారధ్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్‌వి శ్రీకాంత్ సారధ్యంలో వారి సిబ్బంది, డాక్టర్లు హాజరయ్యారు. వాతావరణం మార్పుతో పశువులకు సోకే వ్యాధులను గుర్తించుటకు సకాలంలో వైద్యసదుపాయాలు అందించుటకు ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ శ్రీకాంత్ వివరించారు. గ్రామంలోని పశుసంపదను అభివృద్ధి చేస్తున్న పాడి రైతులకు పలు సూచనలు చేసారు. గోర్రెలు, మేకల్లో ఈ వాతావరణంలో నట్టల వ్యాధి వస్తుందని వెంటనే వైద్య సహాయం అందించాలని పాడి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా పొట్టెళ్ళకు డీవార్మింగ్ మందులు అందించారు. ఈ మందులు తాగింటం వల్ల గొర్రెలు, మేకల్లో ఉండే నట్టలను నిర్మూలించి రక్తహీనతనుతొలగించి బరువు పెంచుటకు ఉపయోగపడుతుందని వివరించారు. నియోజకవర్గ స్థాయిలో పశువ్యాధి నిర్ధారణ కేంద్రాలలో వైద్యపరీక్షలు జరిపామన్నారు. పేడ పరీక్షల ఆధారంగా ఇక్కడ అవసరమైన మందులను ఎంపిక చేసి అందుబాటులో ఉంచామన్నారు. పశుసంరక్షణ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో రాబోవు పది రోజుల్లో87461 జీవాలకు మందులు సరఫరా చేయాలన్నది లక్ష్యంగా డాక్టర్ శ్రీకాంత్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎగువవీధి డాక్టర్ రవీంద్ర వర్మ, సహాయకులు జనార్ధన్, వెంకటేష్, యూసుఫ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఎంఎల్ఏ అండ: క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం

శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలు జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలి

బహుమతి ప్రధానోత్సవంలో బొల్లినేని

శ్రీకాళహస్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని క్రీడాకారులను ప్రోత్సహించుటకు యువకుడైన శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఉన్నారని, క్రీడలకు అవసరమైన వాతావరణాన్ని, సౌకర్యాలను కల్పించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సోమవారం శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో జరిగిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీల బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ చైర్మెన్ బొల్లినేని జగన్నాధం నాయుడు అన్నారు. ఇక్కడి క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు జూడో పోటీలను నిర్వహించారు. సోమవారం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమాలను భువన విజయం ఆవరణలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు బొల్లినేని జగన్నాధం నాయుడు ముఖ్యఅతిధిగా వచ్చారు. మరో ముఖ్యఅతిధిగా పుత్తూరు ప్రభాకర్ రాజు హాజరయ్యారు. సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, రాష్ట్ర జూడో పరిశీలకుడు ప్రతాప్‌రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి బాబు, డిఎస్ఏ కోచ్ గోపి, పిడి వెంకటముని పాల్గొన్నారు. ఈ సభలో బొల్లినేని జగన్నాధం నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అంతేకాక జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసిరాష్ట్ర పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేయుటకు ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తిని క్రీడల హబ్‌గా మార్చుటకు ఎంఎల్ఏ ప్రకటించారన్నారు. విద్య విజ్ఞానాన్ని అందిస్తే క్రీడలు దేహధారుఢ్యాన్ని, మంచి ఆలోచనలతో ఉంటారన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా నిర్వాహకులు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఇక్కడ పోటీల నిర్వహణకు ఆర్థిక దాతగా సహాయ సహకారాలు అందించిన బొల్లినేనిజగన్నాధం నాయుడును సత్కరించారు.

చిట్టత్తూరు చెరువును ఆక్రమణల నుంచి కాపాడండి

తొట్టంబేడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని చిట్టత్తూరు గ్రామంలో ఉన్న పెద్దచెరువు, చిన్న చెరువుల్లోని ఆక్రమణలను కాపాడాలని ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డికి సర్పంచ్ కృష్ణమూర్తి, గ్రామానికి చెందిన పి.సురేష్‌లు ఎంఎల్ఏకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా చిట్టత్తూరు గ్రామంలో పెద్దచెరువు సర్వేనంబర్ 42/1లో 100 విస్తీర్ణం ఉందని ఈచెరువులో సుమారు 30 ఎకరాలు కబ్జాచేశారన్నారు. ఇక చిన్నచెరువు సర్వే నంబర్ 43/2లో 38 ఎకరాలు ఉందని ఇంఉదలో 15 ఎకరాలు కబ్జాచేసి దర్జాగా దున్నేసి ఉన్నారని చెరువును కాపాడాలని కోరగా దీనిపై వెంటనే స్పందించాలని తహశీల్దార్ మధుసూధనరావుకు సూచించారు. గతంలో కబ్జాకు గురైన చెరువులను ఆక్రమిస్తే గతంలో ఉన్న తహశీల్దార్‌లు, విఆర్ఓలు బోర్డులు పెట్టారని పోటోలతో సహా ఎంఎల్ఏకు వివరించారు. ప్రజా సమస్యల స్వీకరణ దరఖాస్తు నంబర్ 1311గా కంప్యూటర్‌లో నమోదైంది.

సేంద్రీయ వ్యవసాయ పంటలే ఆరోగ్యానికి శ్రేయస్కరం

తొట్టంబేడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సేంద్రీయ వ్యవసాయ పంటలే ఆరోగ్యానికి శ్రేయస్కరం అని పలువురు సేంద్రీయ వ్యవసాయ రైతులు అన్నారు. సేంద్రీయ వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం ఎపిసిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో తొట్టంబేడు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో సేంద్రీయ వ్యవసాయంతో పండించిన కూరగాయల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిలో గోంగూర, మునగాకు, వంకాయలు, బెండకాయలు, ఇతర ఆకుకూరలు, కూరగాయాలు ఉన్నాయి. మండలంలోని పెద్దకనపర్తి, పూడి, కాసరం గ్రామాలకు చెందిన యూనిట్‌లో పి.సుధాకర్‌నాయుడు, ఎ.పద్మావతి, జి.లీనాభార్గవిలు సేంద్రీయ వ్యవసాయంతో పండించిన ఆకు కూరలు, ఆరోగ్యానికి ఎంతో మంచిదని రసాయన ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. ప్రతిరైతు సేంద్రీయ వ్యవసాయం లేదా ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు వాడితేనే ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఒక ఆకు కూరలు, కాకుండా ఆహారధాన్యాలైన బియ్యంను కూడా విక్రయిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి సేంద్రీయ వ్యవసాయంతో పండించిన పంటలను కొనుగోలు చేయాలని సేంద్రీయ వ్యవసాయ రైతులను ప్రోత్సహించాలని కోరారు.

సాంబయ్యపాళెంలో పల్లెపండుగ కార్యక్రమం

తొట్టంబేడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని సాంబయ్యపాళెంలో పల్లెపండుగ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి పాల్గొని రూ.20 లక్షలతో గ్రామంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపక చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమాన్ని ప్రతి మండలంలో నిర్వహించామని ప్రతి మండలానికి రూ.2కోట్లు నిధులు మంజూరు కాగా నేడు తొట్టంబేడు మండలంలోని సాంబయ్యపాళెంలో రూ.20లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దిగువమాఘంలో ఘనంగా రాజన్న వర్ధంతి వేడుకలు

తవణంపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ మంత్రి గల్లా అరుణకుమారి తండ్రి, మాజీ ఎంపి దివంగత పాటూరి రాజగోపాల్ నాయుడు (రాజన్న) 27వ వర్ధంతి వేడుకలను సోమవారం ఆయన స్వ గ్రామమైన దిగువమాఘంలో అత్యంత ఘనంగా నిర్వహిం చారు. దిగువమాఘంలోని రాజన్న మెమోరియల్ పార్క్ లో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా రాజగోపాల్‌నాయుడు కుమార్తె మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, అమరరాజా వ్యవస్థాపక చైర్మన్ గల్లా రామచంద్రనాయుడు దంపతులు, అమర హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ రమాదేవిలు రాజన్న పార్క్‌లోని రాజగోపాల్‌నాయుడు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పేదల పక్షపాతి రాజగోపాల్‌నాయుడు అని కొనియాడారు. మండల ఈకార్యక్రమంలో దిగువమాఘం సర్పంచ్ గోపీ, మాజీ సర్పంచ్ కుమార్‌నాయుడు, రాజన్న ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాళ్ళపల్లిచ యల్లంపల్లె సురేష్, గ్రామస్థులు, గల్లా అభిమానులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ అండర్ 19 ఛాంపియన్ షిప్ వి భాగంలో జాతీయ స్థాయికి ఎంపికై న టి.శ్రీలక్ష్మి

తిరుపతి విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యా ర్థినిలు అక్టోబర్ రెండు నుంచి నాల్గవ తేదీ వరకు ఏలూరు జిల్లా పెడవేగిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాల యందు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరెషన్ అంతర జిల్లాల స్టాఫ్ బాల్ అండర్-19 బాలిక, బాలుర విభాగంలో రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో టి.శ్రీ లక్ష్మిద్వి సం.హెచ్ ఇ సి, ఎమ్ నిశిత ఏంఈ సి, పి తనూజ -హెచ్ ఈ సి గెలుపొందారని కళాశాల ప్రిన్సిపల్ డా.సి.భువనేశ్వరి వెలవరించారు. వీరిలో టి శ్రీ లక్ష్మి డిసెంబర్ లో మహారాష్ట్రలో జరగబోయే ఎస్ జి ఎఫ్ ఐ స్టాఫ్ బాల్ అండర్ 19 ఛాంవియన్ షిప్ కి అర్హత సాధించిందని అభినందించారు ఇదే ఉత్సాహంతో మరియు పోరాట స్ఫూర్తితో జాతీయ స్థాయిలో కూడా గెలుపొంది కళాశాలకు, టిటిడి మరియు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. వీరికి శిక్షణ ఇచ్చిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులంతా ప్రోత్సహించి అభినందించారు.

స్విమ్స్ శ్రీ పద్మావతి ఆసుపత్రిలో హెర్నియా వారోత్సవాలు

తిరుపతి హెల్త్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

స్విమ్స్ జనరల్ సర్జరీ విభాగంలో ఈ నెల 21వ తేది నుంచి 26వ తేది వరకు స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి. కుమార్, డీన్ డా. ఆల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ ఆధ్వర్యంలో స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్‌లో హెర్నియా వారోత్సవాలు ప్రారంభించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ జనరల్ సర్జరీ విభాగం విభాగాధిపతి డా. ముత్తీశ్వరయ్య ఆధ్వర్యంలో హెర్నియా వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, వివిధ రకాల హెర్నియాలను కనుగొని దానికి సంబంధించిన పేషెంట్లకు తగిన నిర్ధారణ పరీక్షలు చేయించి, వీలైతే ఒక రోజులో సర్జరీ చేసి పేషెంట్‌కు ఉపశమనం కలిగిస్తారని, హెర్నియా కలిగిన పేషంట్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. సర్జరీ అనంతరం రివ్యూలు క్రమంతప్పకుండా చేసి, పేషెంట్లు త్వరతిగతిన కోలుకునే అవకాశం కల్పిస్తారని, హెర్నియాకి సంబంధించిన కారణాలు, దాని వివిధ చికిత్స విధానాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్విమ్స్ శ్రీ పద్మావతి ఆసుపత్రి భవనం రూమ్ నెంబర్ 49 నందు డాక్టర్స్‌ను సంప్రదించాలని ఇతర వివరాలకు 7382067087 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ఏరియా ఆసుపత్రిలో రోగులకు "డైట్"

నాణ్యతా ప్రమాణాలు పాటించండి..! ఎంఎల్ఏ పులివర్తి నాని

చంద్రగిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి(సామాజిక ఆరోగ్య కేంద్రం)లో రోగులకు మూడు పూటలా డైట్ అందించే కార్యక్రమాన్ని సోమవారం ఎంఎల్ఏ పులివర్తి నాని ప్రారంభించారు. ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తున్న ఏంఎల్ఏ రోగులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకు సూచించారు. పేదల ఆకలి ఎరిగిన ప్రభుత్వం ఏ ఒక్క రోగి ఆకలితో బాధపడకూడదని ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆ మేరకు రోగులకు భోజనాన్ని అందించారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. అడిగిన వెంటనే 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు పెంచడంలో, పోస్టుమార్టం నిర్వహించేందుకు ఇక్కడ అనుమతులు రావడంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ వుందన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి..!

తహశీల్దార్ వెంకటరమణ

రామచంద్రాపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

శవైకాలువ, బ్రాహ్మణ కాలువ రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వెంకటరమణ కోరారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 24న శవైకాలువలో, 25న బ్రాహ్మణ కాలువలో గ్రామసభలు జరుగుతాయన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే రెండు రెవెన్యూ గ్రామాలలో పూర్తి చేసినట్లు వెళ్ళడించారు. రీ సర్వేలో తమ అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా గ్రామసభలలో తెలియజేసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ గ్రామసభలకు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ అమృత, డిప్యూటీ తహశీల్దార్ అన్వర్ భాషా, మండల సర్వేయర్ రమేష్‌బాబు, కమ్యూనిటీ సర్వేయర్ మణి, విఆర్ఓలు పాల్గొంటారని అన్నారు.

సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం

తిరుపతి విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

అగ్రికల్చరల్ వర్సిటీలో సోమవారం ఏరుశాఖ కేంద్రం చిత్తూరు కోఆర్డినేటర్ డాక్టర్ బి సంధ్యారాణి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అధికారి డాక్టర్ బి సంధ్యారాణి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అధికారి డాక్టర్ వి సముతలి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ప్రతినిధులకు సమగ్ర పోషక యాజమాన్యం పై 15 రోజుల సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించడం జరిగింది. పిఎసి సభ్యులకు పంటకు ఎరువుల ప్రాముఖ్యత వాడకం కేంద్రీయ ఎరువులు జీవన ఎరువులు ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వాడాలి వంటి వాటి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ పంటలకు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధినేత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని చెప్పారు. మొదటి రోజు డాక్టర్ కె.వి నాగ మాధురి పిఎసి స్టాఫ్ కు వివిధ రకాల ఎరువులు వాటి ప్రాముఖ్యతను గురించి డాక్టర్ భార్గవ్ భూమి ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కదిరి మోహన్ పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్సులో ఘనంగా అమరవీరులకు నివాళి

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో సోమవారం అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్సు ఎస్పి పి. శ్రీనివాస్ మాట్లాడుతూ 1959 అక్టోబరు 21న సిఆర్ పీఎఫ్ డిఎస్పి కరమ్ సింగ్ నేతృత్వంలో చైనా చేసిన మెరుపు దాడుల్లో 16 మంది జవాన్లు మరణించిన రోజును సంస్మరణ దినోత్సవంగా జరుపుకంటున్నట్లు తెలిపారు. గత ఏడాది టాస్క్‌ఫోర్సు కానిస్టేబుల్ బి. గణేష్ మరణించడాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నెల 31 వరకు అమర వీరులను సంస్మరిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని వీధులను నిర్వహించాలని సూచించారు. దీనికి ముందు డిఎస్పీ జి.బాలిరెడ్డి గత సంవత్సరం దేశ వ్యాప్తంగా మరణించిన అమర వీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఐ కె. సురేష్ కుమార్ రెడ్డి నిర్వహించగా, సిఐ సురేష్ కుమార్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇంకాఎసీఎఫ్‌శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓలు మురళీకృష్ణ, ఆర్ఐ కృపానంద, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

శివయ్య సేవలో జనసేన ఎంఎల్‌సి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం విశాఖ ఎంఎల్‌సి (జనసేన) పిడుగు హరిప్రసాద్ కుటుంబసమేతంగా పూజలు జరుపుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో అధికారులు, జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జి వినూత కోట సారధ్యంలో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. శ్రీకాళహస్తీశ్వరుని ప్రాశస్త్యం తెలుసుకొని తాము వచ్చామని ఎంఎల్‌సి వివరించారు. స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న వారికి మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. జనసేన నాయకుడు మొదటి సారి శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తల్లో జోష్ చోటు చేసుకుంది. వినూత సారధ్యంలో జనసేన నాయకులు, వీరమహిళలు, ఘన స్వాగతం పలికారు. వారికి వినూత సారధ్యంలో శ్రీకాళహస్తిలో ప్రఖ్యాతిగాంచిన కలంకారి కళాఖండాన్ని అందించారు. పలువురు వారిని దుశ్శాలువలతో ముంచెత్తారు. మరో వర్గంకు చెందిన జిల్లా కార్యదర్శి చక్రధర్ సారధ్యంలో స్వాగతం పలుకుతూ సత్కరించారు.

అబాకస్ పోటీల్లో విశ్వభారతి విద్యార్థికి మొదటి బహుమతి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

తమిళనాడు రాజధాని చెన్నైలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన అబ్‌కాస్ పోటీల్లో శ్రీకాళహస్తిలోని విశ్వభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థి మొదటి బహుమతి సాధించింది. ఈ విద్యార్థిని సోమవారం పాఠశాలలో సత్కరించారు. పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఇరగ చరిష్మ అంతర్జాతీయ పోటీలకు హాజరై పాఠశాల పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసారు. నిర్వాహకులుబంగారు పతకాన్ని ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ మేరకు పాఠశాలలో కరస్పాండెంట్, దేరంగుల శోభ, ప్రధానోపాధ్యాయులు దేరంగుల శ్రీధర్‌లు అభినందించారు.

కుక్కల గుంట పాయల్ సెంటర్‌లో ఉచిత నేత్ర శిబిరం

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం కుక్కల గుంట పాయల్ సెంటర్ గిరిజన కాలనీలో సోమవారం డీలర్‌జయశేఖర్ రాజు సారధ్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంను అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ డాక్టర్లచే ఉచిత వైద్యశిబిరాన్ని నిర్విహించారు. సామాన్యులు కూడా వర్షాకాలం ఈ కాలనీలోకి వెళ్ళలేరు. అలాంటి మారుమూల గిరిజన కాలనీలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 60 మందికి వైద్య పరీక్షలు కొందరికి ఆపరేషన్స్‌కు అవకాశ కల్పించారు. డాక్టర్ జరిపారు. ఉచితంగా మందులు పంపిణి చేసారు. కేశవ్, డాక్టర్ రాజేష్‌లు వైద్యపరీక్షలు జరిపారు.

శ్రీ మునీశ్వర స్వామి ఆలయంలో వైభవంగా పూజలు

నగరి, అక్టోబరు 21 ప్రభాతవార్త:

రాతన మునీశ్వరాలయంలో సోమవారం వైభవంగా రిసర గ్రామ భక్తాదులు వారి సహకారంతో ఆలయం పక్కన ఆలయ పనులు జరుగుతుండగా మరో వైపు ు. అతి త్వరలోనే కుంభాభిషేక కార్యక్రమం ఏర్పాటు టీ సభ్యుల సమావేశంలో సభ్యులు వెల్లడించారు. నులు కిటికీ తలుపులు పనులు చేయుటకు దాతలు తమవంతు సహకారం అందించగలమని సేవా సభ్యులకు తెలిపారు. శుక్రవారం, ఆదివారం శ్రీ మునీశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చుకుంటున్నారని వారికి అన్ని వసతులు ఇప్పటికే కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

అమరవీరుల త్యాగాలు అమూల్యం

నగరి, అక్టోబరు 21 ప్రభాతవార్త:

విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని సీఐ మహేశ్వర్ అన్నారు. అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని సోమవారం పోలీసులతో కలసి అమర వీరు లకు జోహార్లు చెబుతూ ర్యాలీ, మానవహారం నిర్వ హించారు. సమాజంలో శాంతి భద్రతలను కాపా డడంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. ఎన్నో కష్ట కష్టాలను ఎదుర్కొంటూ విధి నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్న వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. పోలీసు అమర వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి ధర్మమన్నారు. అమర వీరుల జీవితాలు ప్రతి పోలీసు అనుసరించాల్సిన మార్గాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, సూర్య కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూలు బస్సు బోల్తా - విద్యార్థులకు గాయాలు

కేవీబీ పురం, అక్టోబరు 21 ప్రభాతవార్త:

మండలంలోని ఎస్ఎల్ పురం గ్రామం వద్ద ఓ ప్రైవేటు స్కూలు బస్సు బోల్తా పడడంతో పలువురు విద్యార్థులకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. విద్యార్థులు, గ్రామస్తుల సమాచారం మేరకు... మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు స్కూలులో చదువుకుంటున్న కళత్తూరు, ఎస్ఎల్ పురం వేములపూడి, కొండల్లో ఆధవరం గ్రామాలకు చెందిన విద్యార్థులను సాయంత్రం పాఠశాల ముగిసిన తరువాత విద్యార్థులను ఇంటికి తీసుకెళుతున్న సమయంలో ఎస్ఎల్ పురం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పాఠశాలకు చెందిన బస్సు పంట పొలాల్లోకి ఒరిగిపోయి బోల్తా పడింది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

విరివిగా బీజేపీ సభ్యత్వాల నమోదు

కేవీబీ పురం, అక్టోబరు 21 ప్రభాతవార్త:

మండలంలోని కేవీబీ పురం, రాయపేడు, సదాశివపురం, ఒళ్లూరు, పాతపాళెం, సిద్ధమనాయుడు కండ్రిగ, వేములపూడి గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పి.ఎం.శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విరివిగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌యాదవ్ మాట్లాడ

కుప్పం మున్సిపాలిటీకి 50కోట్ల నిధులు మంజూరు

- కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్
- అభివృద్ధి పనులకు త్వరలోనే మరిన్ని నిధులు
- ప్రజాదర్బార్‌తో నేరుగా గ్రామాల్లోకి !!

కుప్పం, అక్టోబర్ 21 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రభుత్వం కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి యాభై కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం మండల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలనుంచి వినతిపత్రాలను నేరుగా స్వీకరించారు. అనంతరం ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. కుప్పం నియోజకవర్గానికి సంబంధించి త్వరలోనే మరిన్ని నిధులు మంజూరవు తాయన్నారు. ఆ నిధులతో ఎస్సీ,ఎస్టీ హాస్టల్ భవనాల మరమ్మతులు, గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల ఏర్పాటు, మరమ్మత్తులు ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులను తానే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానన్నారు. అంగన్‌వాడీ, గోకులం షెడ్లను పరిశీలించానని, ప్రస్తుతం జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను పరిశీలిస్తానని పేర్కొన్నారు. ఇకపై ప్రతిశుక్రవారం తాను స్వయంగా ప్రభుత్వ శాఖల్లో తనిఖీలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. నవంబర్ 13నుంచి 'ప్రజాదర్బార్' కార్యక్రమం కుప్పం నియోజకవర్గంలో తాను ప్రారంభిస్తాన న్నారు. ప్రతినెలా ఓ మండలంలోని ఓ పంచాయతీలో బుధవారం ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5గంటల దాకా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రజలనుంచి సమస్యలు అడిగి తెలుసుకుని మధ్యాహ్నం అధికారులతో కలసి తానే స్వయంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటానని పేర్కొన్నారు. కుప్పం అభివృద్ధిపై సిఎంఒ అధికారులు సమీక్షలు జరుపుతు న్నారని పేర్కొ న్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకు సంబంధించి త్వరలోనే ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) టెక్నాలజీని వినియోగం తీసుకువస్తామ న్నారు. కుప్పంలో ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు తమదృష్టికి వచ్చిన సమస్యలను వారంలోగా పరిష్కరించాలన్నారు. ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదులకు సంబంధించి అవి ఎప్పుడు ఎలా పరిష్కారమవుతాయనే అంశంగా తగిన ఎండార్స్‌మెంట్ అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అధికారయంత్రాంగం సైతం సమన్వయంతో పనిచేసి అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంకు చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఇలు గురవారెడ్డి, ప్రభాకర్, సుబ్రమణ్యం, తహశీల్దార్ చిట్టిబాబు,ఎంపిడిఒ సాయిలహరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం : ఎమ్మెల్యే

చిల్లకూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యపడుతుందని గూడూరు ఎమ్మెల్యే డా. పాశం సునీల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కాకువారిపాలెం, బల్లవోలు, తిక్కవరం ముత్యాలపాడు, గ్రామాల్లో సుమారు 50 లక్షల రూపాయిలతో సిసి రోడ్లు ఏర్పాటుకు శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి జరిగిందంటే అది గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే తప్ప మరొకటి లేదన్నారు. వైసిపి ప్రభుత్వం ఉన్న ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారే తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీలో ఎక్కువ యువతకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాకువారిపాలెం గ్రామంలో స్మశానం ఆక్రమణకు గురి అయి ఉందని వెంటనే సమస్య పరిష్కరించాలని వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అందించడమే పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో పలు సంస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధికారులు ఉచ్చూరు వెంకటేశ్వర్ రెడ్డి, ప్రముఖ పరిశ్రమవేత్త తానంకి నానాజీ, జడ్పిటిసి మన్నెం శీనయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, టిడిపి నాయకులు సన్నార వెంకటరమణారెడ్డి, యదనపర్తి భాస్కర్ రెడ్డి, దువ్వూరు వినయ్ రెడ్డి, దువ్వూరు కృష్ణారెడ్డి, పచ్చ వెంకటేశ్వర్ నాయుడు, ఓదూరు సత్యనారాయణ రెడ్డి దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, రావుల వెంకటేశ్వర్లు, చెరుకూరు పద్మజ, ఎంపిడిఓ గోపి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఏపిడి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ఎంత కాలం మాకు ఈ నిరీక్షణ!

పిఎం విశ్వ కర్మ లబ్ధిదారుల ఆవేదన

పాకాల, అక్టోబర్ 21 ప్రభాతవార్త : పాకాల మండలంలోని అన్ని రకాల చేతి వృత్తుల వారు, కళాకారులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఇంకెంత కాలం మాకు ఈ నిరీక్షించాలి అంటూ పిఎం విశ్వకర్మ లబ్ధిదారులు ఆవేదన చెందారు. సార్వత్రిక ఎన్నికల వేళ దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చకపోవడంపై లబ్ధిదారులు పెదవి విరుస్తున్నారు. నిరుపేద కుటుంబంలో ఆర్థిక స్వావలంబన దిశగా వారి కులవృత్తుల పైన నైపుణ్యాభివృద్ధి ట్రైనింగ్ ఇవ్వడమే కాకుండా రోజుకు 500 రూపాయిలు చొప్పున స్టైఫండిస్తూ నైపుణ్య ధ్రువీకరణ పత్రం అందించి వారి స్వశక్తిగా నిలబడేందుకు గాను 15 వేల రూపాయిలు విలువచేసే టూల్ కిట్ అందిస్తామన్నారు. ఇప్పటికి కొంత మందికి ట్రైనింగ్ దశ పూర్తయి సర్టిఫికెట్లు అందించారు. ఇంకా నైపుణ్య శిక్షణ పూర్తి కాకుండా చాలా మంది అర్హులైన చేతివృత్తుల వారిని ఆర్థికంగా నిలబెట్టే లక్ష్యంలో భాగంగా నైపుణ్య శిక్షణ పూర్తి కాకుండా చాలా మంది అర్హులైన చేతివృత్తుల వారు ప్రభుత్వం నుంచి వచ్చే పిలుపు కోసం ఎదురుచూస్తున్నారు. పూర్తి స్థాయిలో చేతివృత్తుల వారిని ఆర్థికంగా నిలబెట్టే లక్ష్యంలో భాగంగా నైపుణ్య శిక్షణ అనంతరం వారికి అనుభవం ఉన్న వృత్తిలో రాణించడానికి ప్రభుత్వం హామీగా ఉండి నిజమైన లబ్ధిదారుడికి 40 పైసల వడ్డీకి ఒక లక్ష నుండి మూడు లక్షల వరకు రుణ సహాయంగా అందిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటువంటి స్థితిలో చేతి వృత్తుల వారి కోసం ప్రారంభించిన ఈ పథకం నైపుణ్యం ఉండి రాణించలేని పేదవారి జీవితాలకు ఒక ఆశాజ్యోతిగా కనిపించిన ఈ పథకం కార్యరూపం దాల్చడంలో ఎందుకింత జాప్యం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ స్కీమ్ ప్రయోజనాల కొరకు బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసి మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా సమోదు చేసి ఉన్నారు.

కరణంవారిపల్లిలో చిరుత కలకలం...?

-భయాందోళనలో గ్రామస్తులు

చౌడేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త : ఊరంతా నిద్రిస్తున్న సమయమది సమీప తోటలోంచి వామ్మో పులి అంటూ అరుపులు...నిద్రమత్తు వదిలించుకొని తోటలోకి ఒకటే పరుగులు...ప్రశాంతంగా వున్న గ్రామంలో చిరుత సంచారం వార్త వినగానే ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మండలంలోని కాగతి పంచాయతీ కరణంవారిపల్లికి చెందిన రాజమ్మ సోమవారం తెల్లవారు జామున లేచి సమీపంలోని తమ బోరుబావి వద్దకు వెళ్ళింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి భూమిపై అడుగులు కొట్టొచ్చినట్లు తెలుస్తున్నాయి. దీంతో మార్గమద్యలోని మామిడి తోటగుండా నడుచుకొంటూ వెళుతున్న రాజమ్మకు చిరుత కాలిముద్రలు కనిపించాయి. ఇక ఆలస్యం చేయకుండా ఆమె కాళ్ళకు పనిచెప్పి గట్టిగా కేకలు వేసుకొంటూ పరుగులు తీసింది. రాజమ్మ కేకలు విన్న పల్లెజనం మామిడితోటలోకి వెళ్ళారు. అక్కడ చిరుత దాని పిల్లచిరుత కాలిముద్రలు కనిపించాయి. అంతేకాకుండా తోటకంచెకు వెంట్రుకలు వారి కంట పడ్డాయి. దీనివల్ల గ్రామస్తులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ఇటీవల కాలంలో చుట్టు పక్కల మండలాలందు చిరుతలు సంచరిస్తున్నాయన్న వార్తలు సోషియల్ మీడియాలో హల్‌ఛల్ చేస్తున్నాయి. దీనికి కాలిముద్రలు తోడు కావడంతో మరింతగా భయపడ్డారు. కరణంవారిపల్లికి సమీపంలో అడవులు లేకపోయినప్పటికీ చుట్టూ మామిడి తోటలు అటవీ ప్రాంతాన్ని తలపిస్తాయి. కరణంవారిపల్లిలోని మామిడి తోటలో అడవి జంతువుల కాలిముద్రలు కనిపించడం వాస్తవమని పుంగనూరు ఫారెస్టు అధికారులు రామయ్య, యువరాజులన్నారు. గ్రామంలో చిరుత దాని పిల్ల చిరుత సంచరిస్తుందన్న విషయాన్ని తెలియగానే సంఘటనా స్థలానికి వారు చేరుకొన్నారు. కాలిముద్రలు చిరు తవికాదనీ, హైనా, రేసుకుక్కలకు సంబంధించినవిగా వారు పేర్కొన్నారు.

బాధ్యతగా పరిశీలించి సమస్యల పరిష్కారం

- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీలపై అధికారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను అధికారులు బాధ్యతగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాలులో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్యలు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అందిన సమస్యలపై ప్రతి వారం సమీక్ష వుంటుందని, ప్రజల నుండి సమస్యలపై అందిన ప్రతి అర్జీలు త్వరితంగా పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ఎక్కడైనా అర్జీలు రీ-ఓపెన్ అయితే అందుకు గల కారణాలను వివరించాల్సి వుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

డిజిటల్ టెక్నాలజీపై ఔత్సాహిక మహిళలకు ప్రత్యేక శిక్షణ

తిరుపతి విద్య, అక్టోబర్ 21 ప్రభాతవార్త: పద్మావతి మహిళా వర్సిటీలో ఔత్సాహిక,డిజిటల్ టెక్నాలజీపై మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వీసీ వి.ఉమ తెలిపారు. సోమవారం వర్సిటీలోని సావేరి సెమినార్ హాల్లో ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఆమె మాట్లాడుతూ మహిళా వర్సిటీ,యునైటెడ్ నేషన్స్ ఏషియన్ అండ్ పసిఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఫర్ డెవలప్మెంట్(ఎపీసీఐసీటీ) సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ పైపుణాభివృద్ధి పై జాతీయ సదస్సు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రధానంగా వైఫైశ్రీడీఎక్స్,ఎంపవరింగ్ ఉమెన్ ఎంట్రపెన్యూర్స్ త్రూ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అనే అంశం పై మహిళా వ్యాపార,పారిశ్రామిక వేత్తలకు ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు శిక్షణ ఇవనున్నట్లు చెప్పారు.ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ పేరుతో నిర్వహించే వైఫై డీఎక్స్ శిక్షణ ప్రపంచంలోని 18 దేశాలలో అమలు చేశారని తెలిపారు.ఇందులో ఇండియాలో మహిళా వర్సిటీ లో మాత్రమే వైఫై డీఎక్స్ శిక్షణకు ఎంపికకావడం వర్సిటీకి గర్వకారణమన్నారు.ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం మహిళలు డిజిటల్ ప్రపంచాన్ని ఎదుర్కొని తాము నిర్వహిస్తున్న వ్యాపారాలను లాభసాటిగా మలుచుకునేందుకు అవసరమైన మెలుకువలు,వ్యాపార రంగంలో డిజిటల్ వ్యవస్థ వినియోగంపై అవగాహన కల్పించడమేనని తెలిపారు. యూఎన్, ధాయిలాండ్, సింగపూర్,ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి నిపుణులైన ట్రైనర్స్ ఈ సదస్సుకు వస్తున్నారని తెలిపారు. విదేశీయులు ఇచ్చే శిక్షణ సారాంశాన్ని మాతృభాషలో అనువధించేందుకు మహిళా వర్సిటీ అధ్యాపకులను నియమించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో రిజిస్ట్రార్ రజిని,పీఆర్ఓ రజినీ పాల్గొన్నారు.

తప్పు చేయను... తలవంపులు తీసుకురాను!

-చెవిరెడ్డి, అతని పేటిఎం బ్యాచ్ అసత్య ఆరోపణలు : పులివర్తి

చంద్రగిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త: నేను ఏ తప్పు చేయను, టిడిపికి, నన్ను గెలిపించి మీకు తలవంపులు తీసుకురాను అంటూ ఎంఎల్ఏ పులివర్తి నాని టిడిపి నాయకులు, కార్యకర్తల కరతాళధ్వనుల నడుమ స్పష్టంగా ప్రకటించారు. స్థానిక మార్కెట్‌యార్డు సమీపంలో సోమవారం నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదుకు రూ.100/-లు అన్నారు. శాశ్వత సభ్యత్వానికి రూ.1 లక్షగా నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ అందిస్తున్న సేవలను వివరించారు. ఎంఎల్ఏగా తన విజయంలో కార్యకర్తల కృషి వుందన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు నిజాయితీతో సేవలందించడమే తన ముందున్న లక్ష్యమన్నారు. తాను యువగళం పాదయాత్రలో చెప్పిన మాటలకు కట్టుబడివున్నట్లు తెలిపారు. తాను అవినీతికి పాల్పడితే చంద్రగిరి టవర్ క్లాక్ నిలదీయవచ్చని పునరుద్ఘాటించారు. మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన అనుచరులు పేటిఎం బ్యాచ్ తన కుటుంబంపై అసత్య అవినీతి ఆరోపణలు చేస్తున్నట్లు దుయ్యబట్టారు. లంచాలు తీసుకోవడాన్ని తప్పుబట్టిన ఆయన దానికి బదులు చావడమే మేలన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి సింగు సుధ, మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు(చంద్రగిరి), పెరుమాళ్ పల్లి ఈశ్వర్ రెడ్డి (తిరుపతి రూరల్), తిరుమల రెడ్డి (రామచంద్రాపురం), జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌భాషా, నాయకులు శివకోటి రెడ్డి, కొండూరు ప్రవీణ్ రాయల్, ఏజి పల్లి బాల, బడి సుధాయాదవ్, శానంబట్ల సురేష్‌రెడ్డి, సక్కుర్ ధనంజయ రెడ్డి, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, శానంబట్ల తులసి రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, అమ్ములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"వార్త' ప్రభావం

ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం

- పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

యాదమరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు చిత్తూరు-గుడియాత్తం రోడ్డులో కాశిరాళ్ళ నుండి తమిళనాడు వరకు ఇబ్బందికరంగా వున్న బిటి రోడ్డును వేసి తీరుతామని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ స్పష్టం చేశారు. యాదమరి మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనడానికి సోమవారం వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ ఈ రోజు వార్త దినపత్రికలో 'అప్పుడు మరచిపోతే ఎలా!' 'ఎమ్మెల్యే అయిన వెంటనే రోడ్డు వేస్తానని హామీ' అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చిత్తూరు-గుడియాత్తం రోడ్డులో కాశిరాళ్ళ నుండి తమిళనాడు సరిహద్దు వరకు అధ్వాన్నంగా వున్న రోడ్డుపై ఆర్‌అండ్‌బి శాఖ మంత్రిని కలిసి ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాశిరాళ్ల నుండి తమిళనాడు సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణం విషయంపై రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేర్చడానికి వీలైనంత త్వరలో కృషి చేసి పూర్తి చేస్తానన్నారు.

నవంబర్ 4నుండి కార్తీకమాస ప్రత్యేక అభిషేకాలు

తిరుపతి,అక్టోబర్ 19ప్రభాతవార్త: పవిత్ర కార్తీకమాసం సందర్భంగా తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. నవంబర్ 4వతేదీ నుండి కార్తీకమాసం సోమవారాలు ప్రారంభమవుతున్నాయి. నవంబర్ 4,11,18,25తేదీలు కార్తీకమాస సోమవారాలు కావడంతో తెల్లవారుజామున 2గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ,సాయంత్రం 4.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు భక్తులకు దర్శనం కల్పిస్తారు. మధ్యాహ్నం2.30గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు అభిషేకం, సహస్రనామార్చన నిర్వహించనున్నారు. డిసెంబర్ 1న మధ్యాహ్నం 12గంటల నుండి 1గంట వరకు చండికేశ్వరస్వామికి అభిషేకం, త్రిశూల స్నానం జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు లక్షదీపారాధన, పంచమూర్తులు విఘ్నేశ్వరస్వామి, వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి, కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారు, చండికేశ్వరస్వామికి ఆరాధన నిర్వహిస్తారు. ఆ తరువాత పంచమూర్తులను పురవీధుల్లో ఊరేగిస్తారు. కార్తీకమాసంలో కపిలేశ్వరస్వామిని ఆవు పాలతో అభిషేకించి,జాజిపూలతో అర్పించినట్లయితే శివస్థానాన్ని పొందుతారని పురాణప్రశస్తి.

అబ్‌కాస్‌పోటీల్లో విశ్వభారతి విద్యార్థికి మొదటి స్థానం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త : చెన్నైలో జరిగిన అంతర్జాతీయ అబ్‌కాస్ పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన మాస్టర్ అబ్‌కాస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి అవార్డుల పంటను పండించారు. పట్టణంలోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు చదువుతున్న చరిష్మ మొదటి స్థానంలో నిలిచినట్లు కరస్పాండెంట్ శోఖ, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ తెలిపారు. అబ్‌కాస్ మెంటల్ అర్థమెటిక్ టీచర్ అసోసియేషన్ వారునిర్వహించిన అంతర్జాతీయ ఆన్‌లైన్ అబ్‌కాస్ కాంపిటీషన్లో శ్రీకాళహస్తిలోని ఎన్.ఎం.ఏ.ఇన్స్టిట్యూట్ నుంచి 32 మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది విద్యార్థులు ఛాంపియన్ ఆఫ్ చాంపియన్ 3 ఛాంపియన్స్‌లు సాధించటం గమనించదగ్గ విషయం. ఇందులో మొదటి రెండు స్థానాలు సాధించటం గర్వ కారణమని లిటల్‌మాస్టర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు డైరెక్టర్ దివ్య, చైర్‌పర్సన్ మునికుమార్‌లు వివరించారు. చైన్నైలో నిర్వహించిన పోటీల్లో అందరి ఆలోచనలను అబ్బురపరచినటువంటి విద్యార్థి ఆకాంక్ష అరుదైన జ్ఞానాన్ని సాధించింది. అది ఏక కాలంలో ముగ్గురు వ్యక్తులు అడిగేటటువంటి లెక్కలకు తిరిగి ఏక కాలంలో ముగ్గురు వ్యక్తులు సరైన సమాధానాలు చెప్పటం అరుదైన జ్ఞానం నగరాలకు మించి శ్రీకాళహస్తి విద్యార్థులు ప్రత్యేక జ్ఞానాన్ని నగరాలకు మించి తమ విద్యార్థులు ప్రదర్శించటం తమ విద్యాప్రమాణాలకు నిదర్శనం అన్నారు. ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులను సత్కరించారు. మొదటి లెవల్‌లో గుణశేఖర్,మిశాల్, రిత్విక్, నందకిషోర్, లిఖిత, మోహన్ కృష్ణ, సమన్విక, ధృబోజ్యోతి, మాన్విత ప్రజ్వాల్, చంద్రశేఖర్, ఆఖీల్, రితేష్, గగనసిందూ, భ్యాతేశ్వర్‌యాదవ్, బిలేష్, ద్వితీయ స్థానంలో భవదీప్, మూడవ స్థానంలో ఎస్.కార్తీక్, పుర్వాజ్, తనీష్, మహేష్ చంద్ర, చక్రినంద, యోగేశ్వరి, నాల్గవ స్థానంలో చరిష్మా, హేమేష్, విష్ణువల్లభ్, 6 స్థానంలో హేమిష్, ఛాంపియన్‌గా మొదటి బహుమతి రితేష్, రెండవ స్థానంను నీరవ్‌రాయహ,రిషిలు దక్కించుకున్నారు. ఈ అభినందన సభలో ఎస్ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ రామకృష్ణమఠం వ్యవస్థాపకులు గోపి, ఎంప్లాయిస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు హేమకుమార్, ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ బ్రాంచి మేనేజర్ పాఠశాల చైర్మెన్ మునికుమార్ డైరెక్టర్ ఆర్ దివ్యలు పాల్గొన్నారు.

పాత్రికేయుల సంక్షేమానికి అంకితభావంతో కృషి

-తిరుపతి ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడు,కార్యదర్శి మురళి, బాలచంద్ర

తిరుపతి,అక్టోబర్ 21ప్రభాతవార్త: ఆధ్యాత్మికనగరం..యాత్రాస్థలం తిరుపతి ప్రాధాన్యత సంతరించుకుందని, ఇక్కడ మీడియారంగంలో పనిచేస్తున్న ప్రింట్,ఎలక్ట్రానిక్ ఛానెళ్ళ పాత్రికేయుల సంక్షేమానికి అంకితభావంతో కృషి చేస్తామని తిరుపతి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు ఆర్.మురళి, కార్యదర్శి పి.బాలచంద్ర, కోశాధికారి జి.చంద్రబాబు తెలిపారు. మాపై విశ్వాసం ఉంచి భారీ విజయాన్ని చేకూర్చిన ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు, సీనియర్ పాత్రికేయ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, వారి సంక్షేమానికి తొలిప్రాధాన్యత ఇస్తామన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌కు ఆదివారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో 517మంది ఓటు వేయగా, ఆ ఫలితాలు సోమవారం వెల్లడయ్యాయి. అధ్యక్షుడుగా ఆర్.మురళి(211 ఓట్లు మెజార్టీ), కార్యదర్శిగా పి.బాలచంద్ర (161ఓట్లు మెజార్టీ), కోశాధికారిగా జి.చంద్రబాబు(137ఓట్లు మోజార్టీ)రాగా ఉపాధ్యక్షులుగా ఆర్. లావణ్యకుమార్ (160ఓట్లు), ఎస్.ప్రకాశ్‌బాబు(211ఓట్లు) గెలిచారు. మురళి,బాలచంద్ర ప్యానల్‌పై తో లినుండి ప్రెస్‌క్లబ్ సభ్యులైన పాత్రికేయులు విశ్వాసంతో ఆదరించారు. ఎన్నికలను సవ్యంగా,పటిష్టంగా సీనియర్ రిపోర్టర్ బొమ్మల మురళీ వారి సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి మురళి,బాలచంద్ర, చంద్రబాబును పలువురు సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అందరూ ఐక్యంగా కలసి పనిచేద్దామని స్వీట్లు పంచుకున్నారు.

రైతులను నిండా ముంచిన వేరుసెనగ సాగు

- ఆదుకోని ఖరీఫ్ సీజన్ .. 2886 హెక్టార్లలో పంటసాగు అంతంతే..

లబోదిబోమంటున్న రైతాంగం !!

కుప్పం, అక్టోబర్ 21 ప్రభాతవార్త : పడమటి నియోజకవర్గాల్లో చివరి నియోజకవర్గమైన కుప్పంలో ఈసారి ఖరీఫ్ సీజను రైతులను నిండా ముంచేసింది. జూన్ నుంచి మొదలయ్యే ఖరీఫ్ సీజనులో పడమటి మండలాల్లో అధికంగా రైతులు వర్షాధార పంట అయిన వేరుసెనగ పంటను సాగు చేస్తారు. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు అందించడంతో పాటు జూన్ నెలలో ఓ మోస్తరు వర్షాలు కురవడంతో రైతులు ఈసారి వేరుసెనగ పంట తమను ఆదుకుంటుందని భావించి దుక్కులు దున్ని విత్తనాలు వేశారు. అయితే విత్తనం మొలకెత్తే దశతో పాటు గింజలు రూపొందే దశలో శుద్ధంగా వర్షాలు లేకుండా పోయాయి. దీంతో రైతులకు వేరుసెనగ పంట ఈ'సారీ' చేయిచ్చింది. పంటసాగుకు వేలాది రూపాయలు ఖర్చు చేసిన రైతులకు కనీసం పెట్టుబడులు కూడా రాలేదు. హెక్టారుకు పదిపన్నుండు క్వింటాళ్లు వంతున రైతులకు వేరుసెనగ కాయలు దిగుబడిగా లభించేవి. అయితే ఈసారి ఒకటి రెండు మించి పంట దిగుబడి రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కుప్పం నియోజకవర్గంలో గతేడాది కంటే ఈదఫా రైతులు వేరుసెనగ సాగును తక్కువగానే చేపట్టారు. రామకుప్పం మండలంలో 848.4 హెక్టార్లు, శాంతిపురంలో 917.9, కుప్పంలో 882.2, గుడుపల్లెలో 239.4 హెక్టార్ల మేర వేరుసెనగ సాగును 2886 హెక్టార్లలో సాగు చేశారు. అయితే జూలై, ఆగస్టు, సెప్టెంబర్